
జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ
డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో
వీక్షించండి
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి వాటిని జాతీయ వార్త తెలుగు దినపత్రికలో ప్రచురిస్తాం.. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం.

ఎడిటర్: చౌదరి, 9963063761



సోమవారం | 28-09-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 795 పేజీలు: 4 వెల : రూ.7


## బీసీ హాస్టల్‌లో..
# బిగ్ స్కామ్!




- అధికార పార్టీ నేత పేరు చెబుతూ ఓ వ్యక్తి వసూళ్ల పర్వం
- అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల పేరిట లక్షల్లో దందా
- జిల్లా అధికారితో పాటు యూనియన్ నాయకుడి అండదండలు
- హాస్టల్లో 30మంది 'పేయింగ్ గెస్టులు' ఉన్నారన్న విమర్శలు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 27 (వార్త): వెనుకబడిన తరగతుల సంక్షేమానికి కేటాయించిన ప్రభుత్వ వసతి గృహాలు కొందరు అక్రమార్కులకు కామధేనువుగా మారాయి. పేద విద్యార్థులకు ఆసరాగా నిలవాల్సిన బీసీ హాస్టళ్లలో కొందరు అధికారుల అక్రమ వసూళ్లు, అధికార దుర్వినియోగం, లంచాల పర్వానికి నిలయాలుగా మారిపోతున్నాయి. ఆమదాలవలస బీసీ కళాశాల/ప్రీ మెట్రిక్ బాలుర వసతి గృహం కేంద్రంగా సాగుతున్న ఈ అక్రమాల దందా జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఆమదాలవలస బీసీ బాలుర హాస్టల్‌లో బెండి లక్ష్మీ నరసమ్మ వార్డెన్‌గా పనిచేస్తుండగా, ఆమె భర్త దవల భాస్కరరావు వార్డెన్ అవతారమెత్తి అనధికారికంగా చక్రం తిప్పుతున్నాడన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నియమావళి ప్రకారం వార్డెన్ మాత్రమే విధులు నిర్వహించాల్సి ఉండగా, అధికారుల కంటిముందే భాస్కరరావు హాస్టల్ పాలనను, విద్యార్థులపై అజమాయిషీని తన చేతుల్లోకి తీసుకున్నాడట. దీన్ని ఎవరైనా ఇదేంటని ప్రశ్నిస్తే.. 'మాకు మాజీ స్పీకర్ సహా ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యేతో పాటు ఆయన పిఏ శ్రీనివాసరావు మాకు సొంత బంధువులు.. మమ్మల్ని ఎవ్వరూ ఏమీ చేయలేరు" అంటూ వార్డెన్ భర్త భయపెడుతున్నాడని కొందరు విద్యార్థులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

### అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల పేరుతో భారీ దోపిడీ!

ఈ ఏడాది జనవరిలో ఎస్.ఎస్.ఆర్ అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా ఫరీద్‌పేటలో పోస్టింగ్ సంపాదించిన భాస్కరరావు, ఆ తర్వాత జిల్లా అధికారిణి ప్రోత్సాహంతో తన భార్య పనిచేస్తున్న ఆమదాలవలస బీసీ హాస్టల్‌కే డిప్యుటేషన్‌పై చేరాడు. అనంతరం రూపేష్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా స్కావెంజర్లు, కుక్, కమాటీ, వాచ్‌మెన్ పోస్టుల భర్తీ ప్రక్రియను తన గుప్పిట్లోకి తీసుకున్నాడు. నేరుగా ఏజెన్సీ ప్రతినిధులతో చేతులు కలిపి.. ఇదే హాస్టల్‌లో పనిచేస్తున్న రుప్ప సురేష్ భార్యకు, తమ్ముడికి ఉద్యోగాలు ఇప్పించడంతో పాటు, మరో 8 మంది నుంచి ఒక్కొక్కరి వద్ద రూ. 2 లక్షల నుండి రూ. 3 లక్షల వరకు వసూలు చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. స్కావెంజర్ పోస్టులకైతే ఒక్కొక్కరి వద్ద రూ.1 లక్ష వసూలు చేసినట్లు తీవ్ర ఆరోపణలు ఉన్నాయి.

### ముడుపుల వాటాలు..
### అధికారుల అండదండలు!

ఈ ఉద్యోగాల పేరిట దండుకున్న లక్షలాది రూపాయల సొమ్మును బీసీ సంక్షేమ శాఖకు చెందిన ఓ అధికారిణి వార్డెన్ల యూనియన్ నాయకుడు కలిసి వాటాలు వేసుకున్నట్లు తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ దంపతులు నిత్యం జిల్లా అధికారులకు ముడుపులు సమర్పిస్తున్నందుకే, వారి అక్రమాలు తెలిసినా ఉన్నతాధికారులు ఏ చర్యలూ తీసుకోకుండా అభయహస్తం అందిస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి.

### హాస్టల్‌లో 'పేయింగ్ గెస్టులు'..

ప్రభుత్వ హాస్టళ్లలో బయటి వ్యక్తులు ఉండకూడదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ, ఆమదాలవలస బీసీ హాస్టల్‌లో ఏకంగా 30 మంది అక్రమ పేయింగ్ గెస్టులను ఉంచి, ఒక్కొక్కరి నుండి నెలకు రూ. 4,000 నుండి రూ. 5,000 వరకు దండుకుంటున్నారని విద్యార్థులు చెబుతున్నారు. వీరి వేధింపులు ఎక్కువయ్యాయని, ఎవరికి చెప్పుకోవాలో తెలియక విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి!

రాజకీయ నాయకుల పేర్లు వాడుకుంటూ, పేద అభ్యర్థుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ, ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్న దంపతులపై తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, ఈ కుంభకోణానికి సహకరించిన జిల్లా అధికారితో పాటు యూనియన్ నేతలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని బాధితులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కాగా, హాస్టల్ అధికారుల అక్రమాలపై కొందరు సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలిసింది.

## గ్రామాల అభివృద్ధే..
# కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తాం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు
- అయోధ్యపురంలో పర్యటన
- రోడ్డు పనులకు శంకుస్థాపన

టెక్కలి/సంతబొమ్మాళి, సెప్టెంబర్ 27 (వార్త): గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పయనిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం టెక్కలి మండలంలోని అయోధ్యపురం గ్రామ పంచాయతీలో మంత్రి అచ్చెన్నాయుడు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాలను పరిశీలించి ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులు, మహిళలు, రైతులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి-16 నుంచి సుఖాదేవిపేట వరకు రూ.1.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న తారు రహదారికి మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే జాతీయ రహదారి-16 నుంచి అయోధ్యపురం మీదుగా సుఖాదేవిపేట రహదారి నుంచి కంట్రగడ వరకు రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు పునర్నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రహదారుల పరిస్థితిని మెరుగుపరిచి ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. గ్రామాల్లో అవసరమైన చోట్ల తారు రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. రానున్న ఆరు నుంచి ఏడు నెలల్లో గ్రామ పంచాయతీ పరిధిలో మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. టెక్కలి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీటిని ఇంటింటికీ అందించాలన్నది తన ప్రధాన లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఇందులో భాగంగా రూ.624 కోట్లతో నియోజకవర్గానికి సమగ్ర తాగునీటి పథకం మంజూరైనట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా హిరమండలం రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకువచ్చి గ్రామాల్లో నిర్మించే మంచి నీటి పథకాల ద్వారా ప్రజలకు సరఫరా చేయనున్నట్లు వివరించారు. తాగునీటి కోసం గ్రామీణ ప్రాంతాల మహిళలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారం చూపేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. సాగునీటి కాలువల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించి నీరు సకాలంలో పొలాలకు చేరేలా చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో గెడ్డలు పొంగి పొలాలు ముంపునకు గురైన విషయాన్ని ప్రస్తావిస్తూ, పూడికతో నిండిన గెడ్డలను తిరిగి ఆధునీకరించి నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రీసర్వేలో చోటుచేసుకున్న భూ సమస్యలను పరిష్కరించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పట్టాదారు పాస్‌పుస్తకాలను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి సుధాకర్, టెక్కలి ఆర్డీఓ ఎం.కృష్ణమూర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బగాది శేషగిరి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# ముంపు లోపాలను గుర్తించి.. తక్షణ చర్యలు చేపట్టండి

* జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
* ముంపు ప్రాంతాల్లో పర్యటన

**నరసన్నపేట/ జలుమూరు/పోలాకి, సెప్టెంబర్ 27 (వార్త):** వరద ముంపునకు గురైన ప్రతి ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నీటి ప్రవాహానికి ఏర్పడిన అడ్డంకులను డ్రోన్ కెమెరాల సాయంతో గుర్తించి వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన నరసన్నపేట, జలుమూరు, పోలాకి, సంతబొమ్మాళి మండలాల్లో పర్యటించారు. తొలుత నరసన్నపేట మండలం మామిడివలస వద్ద ముంపునకు గురైన ప్రాంతాలను ఆయన స్వయంగా పరిశీలించారు. అసిస్టెంట్ కలెక్టర్ హరి ఓమ్ పాండియా, ఇతర అధికారులతో కలిసి కంబకాయ నుంచి మామిడివలస వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్‌పై నడిచి వెళ్లారు. కాలువలు మూసుకుపోవడం, ప్రవాహంలో ఏర్పడిన లోపాలను డ్రోన్ కెమెరాల ద్వారా పరిశీలించి, కారణాలను





అధికారులను అడిగి తెలుసుకుని తగిన సూచనలు అందజేశారు. అనంతరం జలమూరు మండలం గుగ్గిలి పంచాయతీ పరిధిలోని తాళ్లవలస లోతట్టు ప్రాంతాలను, పోలాకి మండలం మగతపాడు గ్రామాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు. అక్కడి నుంచి సంతబొమ్మాళి మండలంలో విస్తృతంగా పర్యటించి వరద ముంపు పరిస్థితులను పర్యవేక్షించారు. ఉదయం తొమ్మిది గంటలకే జిల్లా కేంద్రం నుంచి బయలుదేరిన కలెక్టర్ సాయంత్రం ఐదు గంటలు దాటినా నిరంతరం క్షేత్రస్థాయిలోనే ఉంటూ పరిస్థితులను సమీక్షించారు. వర్షాలు, వరద ఉధృతి తగ్గుముఖం పట్టిన వెంటనే క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు సంయుక్తంగా ప్రతి ఎకరాను సందర్శించి, నిజమైన బాధితులైన రైతులలో ఒక్కరూ కూడా నష్టపోకుండా సమగ్ర జాబితాలను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అదే సమయంలో వర్షాలు, వరదల వల్ల తీవ్రంగా దెబ్బతిన్న పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాల శాఖల పరిధిలోని రహదారులు, తెగిపోయిన కాల్వలు, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, ఇతర ప్రభుత్వ నిర్మాణాల తాత్కాలిక మరమ్మతులను తక్షణమే చేపట్టి సామాన్య ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. శాశ్వత పునరుద్ధరణ పనులకు సంబంధించి సమగ్ర నివేదికలు రూపొందించి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బాధితులకు త్వరితగతిన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో ఆయా మండలాల తహశీల్దార్లు, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.



## ఇన్‌చార్జ్ మంత్రిని కలిసిన డీఎంహెచ్‌వో

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 27 (వార్త):** ఇటీవల బాధ్యతలు చేపట్టిన శ్రీకాకుళం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేష్ కుమార్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ని ఆదివారం విజయనగరం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ నరేష్ కుమార్ విశాఖపట్నం జీవీఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై శ్రీకాకుళం డిఎంహెచ్వోగా వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, తుఫాను కారణంగా వచ్చే విష జ్వరాల పట్ల గ్రామీణ ప్రాంత స్థాయి నుండి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యంతో పాటు సిబ్బంది అందుబాటులో ఉంటారనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు

## ఆర్జీయూకేటీలో దంత వైద్య శిబిరం



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 27 (వార్త):** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయంలో డాక్టర్ లక్ష్మీ నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అడ్వాన్స్ న్యూరో ట్రామా అండ్ డెంటల్ కేర్ సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. దంత వైద్యులు ఇందిర 300 మంది విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు. డైరెక్టర్ ప్రొఫెసర్ గిరిధర్ మాట్లాడుతూ విద్యార్థులకి ఎంటువంటి దంత సమస్యలు ఉన్నా వెంటనే చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనా అధికారి డాక్టర్ శివ రామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ వాసు, డీన్ డాక్టర్ శివ రామ శాస్త్రి,వెల్ఫేర్ డీన్లు డాక్టర్ ప్రకాశరావు, డాక్టర్ యోగేశ్వరి, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఈశ్వరరావు, ఇన్స్టిట్యూట్ మెడికల్ అధికారులు డాక్టర్ భరత్, డాక్టర్ సోనియా, డాక్టర్ కావ్య,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు,వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొనటం జరిగింది.

## ట్రిపుల్ ఐటీ మెస్‌ను తనిఖీ చేసిన విజయనగరం ఎంపీ కలిశెట్టి



**ఎచ్చెర్ల, సెప్టెంబర్ 27 (వార్త):** ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్ మెస్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, ఇతర వసతులు చాలా బాగున్నాయని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని సందర్శించి, మెస్‌ను అకస్మాత్తుగా తనిఖీ చేయడంతో పాటు విద్యార్థులతో ముచ్చటించారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం నాణ్యతగా అందుతున్నాయని, క్యాంపస్ వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటూ చదువుకు ఎంతో అనుకూలంగా ఉందని విద్యార్థులు ఎంపీకి వివరించారు. అనంతరం విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్న ఎంపీ, క్యాంపస్‌లో కల్పిస్తున్న వసతులపై హర్షం వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదివి విద్యార్థులు వారి ఊరికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీయూకేటీ డైరెక్టర్ ప్రొఫెసర్ గిరిధర్ మద్రాస్, పరిపాలనా అధికారి డాక్టర్ ముని రామకృష్ణ, ఆర్థికాధికారి డాక్టర్ వాసు, ఎచ్చెర్ల నియోజకవర్గ ఇంచార్జి లంక శ్యామల రావు, కూటమి నాయకులు, డీన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 28వ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 27(వార్త):** తుఫాన్, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా వాయిదా పడిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని ఈనెల 28న నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈవీఎన్ నరేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, కిశోరులకు ఆల్బెండజోల్ మాత్రలు అందించనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, ఇంటర్మీడియట్, వొకేషనల్ విద్యార్థులు, 19 ఏళ్లలోపు డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులతో పాటు అర్హులైన ఇతర పిల్లలు, కిశోరులు ఈ కార్యక్రమం పరిధిలోకి వస్తారు. నులిపురుగుల నివారణ ద్వారా పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, శారీరక ఎదుగుదల, విద్యా సామర్థ్యాన్ని మెరుగుపరచడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు. సెప్టెంబర్ 28న ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోలేకపోయిన అర్హులకు అక్టోబర్ 5న మాప్‌అప్ రౌండ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యాసంస్థల యాజమాన్యాలు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కోరింది.

**జలుమూరు, సెప్టెంబరు 27 (వార్త):** జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించేందుకు వైద్యాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వైద్యాధికారులు డాక్టర్ జి. సుజాత, డాక్టర్ అహల్య ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను అందించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1 నుంచి 2 సంవత్సరాల వయసున్న పిల్లలకు అర మాత్ర, 2 నుంచి 19 సంవత్సరాల వయసున్న పిల్లలకు 400 మిల్లీగ్రాముల ఒక ఆల్బెండజోల్ మాత్ర అందజేయనున్నారు. మొత్తం 5,180 మంది పిల్లలకు మాత్రలు పంపిణీ చేయనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. మాత్రలను పూర్తిగా నమిలి అనంతరం మింగాలని సూచించారు. నులిపురుగుల సంక్రమణ వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉండటంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రల ద్వారా రక్తహీనతను నివారించడంతో పాటు పోషకాల గ్రహణ సామర్థ్యం మెరుగుపడి, పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడుతుందని వైద్యాధికారులు పేర్కొన్నారు.

## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

* నేర చరిత్ర కలిగిన రౌడీషీటర్లకు

### పోలీసుల కౌన్సెలింగ్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 27(వార్త):** జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నేర చరిత్ర కలిగిన రౌడీషీటర్లకు జిల్లా పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం శ్రీకాకుళం రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌తో పాటు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. శ్రీకాకుళం రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైలు హేమంత్ కుమార్, హైమవతి ఆధ్వర్యంలో ఈ కౌన్సెలింగ్ చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అనవసర ఘర్షణలకు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో జీవనం సాగించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎటువంటి అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనరాదని స్పష్టం చేశారు. పోలీసుల సూచనలు, ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా నేరాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఎవరైనా గొడవలు, బెదిరింపులు లేదా ఇతర నేరాలకు పాల్పడినట్లు గుర్తిస్తే, వారి పై చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు.





## విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ

**పాతపట్నం, సెప్టెంబర్ 27 (వార్త):** మండలంలోని తిడ్డిమి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఆదివారం గ్రామ సచివాలయ ప్రాంగణంలో ఉచితంగా విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఏనుగుదల దేవదాసు సౌజన్యంతో పాఠశాలకు చెందిన 25 మంది పేద విద్యార్థులకు బ్యాగులు, నోట్‌బుక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, రుద్ర, వెంకట్రావు, ధర్మారావు, మాధవరావు, నారాయణ, శ్రీను, చిన్నారావు, రవి, చంటి,సంజీవ్, మేఘనాథం, పార్వతీశంతో పాటు పలువురు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో ఆధ్యాత్మికత పెంపొందాలి

* మొబైల్ ఫోన్ల వినియోగంతో సమయం వృథా
* యువత ఆరోగ్యంపై ప్రభావం
* ఆధ్యాత్మికత, సత్సంగాలతో సత్ప్రవర్తన
* ఆధ్యాత్మిక ప్రవచన కర్త సూచన



**సారవకోట, సెప్టెంబర్ 27 (వార్త):** విద్యార్థులు, యువతలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలని ఆధ్యాత్మిక ప్రవచన కర్త గోవిందరావు సూచించారు. సారవకోట మండలం బుడితి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఆధ్యాత్మిక సత్సంగ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రస్తుత కాలంలో యువతలో మొబైల్ ఫోన్ల వినియోగం విపరీతంగా పెరిగిందని గోవిందరావు అన్నారు. అవసరానికి మించి ఫోన్లకు సమయం కేటాయించడం వల్ల విలువైన సమయం వృథా కావడంతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. చిన్న వయసు నుంచే మొబైల్ వినియోగంపై నియంత్రణ పాటిస్తూ చదువు, వ్యాయామం, ఆధ్యాత్మిక కార్య క్రమాలకు సమయం కేటాయించాలని సూచించారు.యువత ఆరోగ్యంగా, క్రమ శిక్షణతో ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత జీవనశైలిలో మార్పులు రాకపోతే భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన యువత కొరత ఏర్పడే పరిస్థితులు తలెత్తవచ్చని హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల మొబైల్ వినియోగాన్ని పర్యవేక్షిస్తూ వారిని సత్ప్రవర్తన, మంచి అలవాట్ల వైపు నడిపించాలని సూచించారు.ఆధ్యాత్మిక సత్సంగాలు యువతలో మంచి ఆలోచనలు, నైతిక విలువలు పెంపొందించేందుకు దోహదపడతాయని ఆయన తెలిపారు. విద్యార్థులు ఆధ్యాత్మికతను జీవితంలో భాగంగా చేసుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని గోవిందరావు ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, విద్యార్థులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**పాతపట్నం, సెప్టెంబర్ 27 (వార్త):** ఇటీవల తుఫాను, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా వాయిదా పడిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు గంగువాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి హిమాశ్రీ తెలిపారు.

# పర్యాటక రంగాభివృద్ధికి జిల్లాలో అపార అవకాశాలు

* సెట్‌శ్రీ ముఖ్య కార్యనిర్వహణాధికారి విశ్వేశ్వరరావు
* ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం

**శ్రీకాకుళం, సెప్టెంబర్27 (వార్త):** జిల్లాలో పర్యాటక రంగ సమగ్ర అభివృద్ధికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని, వాటిని పూర్తిస్థాయిలో వినియోగించు కునేలా ప్రభుత్వం అన్ని చర్యలూ చేపడుతోందని సెట్‌శ్రీ ముఖ్య కార్య నిర్వహణాధికారి బి.విశ్వేశ్వరరావు తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో పర్యాటక శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. జిల్లా లోని పురాతన దేవాలయాలు, సుందరమైన సముద్ర తీర ప్రాంతాలు, ప్రకృతి రమణీయమైన అటవీ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దవచ్చని వెల్లడించారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి చెన్నకేశవరావు మాట్లాడుతూ అరసవిల్లి, శ్రీకూర్మం, శ్రీముఖలింగం వంటి ఆధ్యాత్మిక నిలయాలతో పాటు బీచ్‌ల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కృషి చేస్తున్నాయని స్పష్టం చేశారు. పర్యాటక రంగం కేవలం వినోదానికే పరిమితం కాకుండా విజ్ఞానం, సాంస్కృతిక వారసత్వ సంపదలపై అవగాహనతో పాటు ఉపాధి అవకాశాల కల్పనకు ఎంతో దోహదపడుతుందని, ప్రపంచంలో పలు చిన్న దేశాలు పర్యాటక రంగం ఆధారంగానే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో నరసన్నపేటకు చెందిన లక్ష్మీ నరసింహ కోలాట బృందం, రఘుపాత్రుని శ్రీకాంత్ శిష్య బృందం ప్రదర్శించిన సాంస్కృతిక



ప్రదర్శనలు సదస్యులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి సాయికుమార్, ఇంటెక్ కన్వీనర్ నూక సన్యాసిరావు, పూర్వ కన్వీనర్ రాధాప్రసాద్, స్వీప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కొమరమణమూర్తి, ఎయిర్ ట్రావెల్ అసోసియేషన్ అధ్యక్షుడు నటుకుల మోహన్, నాగవళి హోటల్ నిర్వాహకులు వరదా వెంకట ఆనంద్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ చిన్నబాబు, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.





జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ముత్యాలమ్మ కోనేరు పరిరక్షణకు..
# శాశ్వత చర్యలు అవసరం



* కాలువలపై సమగ్ర పరిశీలన జరపాలి
* సహజ నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించాలి
* కార్తీకమాసం నేపథ్యంలో అధికారులు తక్షణమే స్పందించాలి
* ప్రముఖ డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు

**పలాస, సెప్టెంబరు 27 (వార్త):** పలాస పట్టణంలోని ముత్యాలమ్మ కోనేరు (నెహ్రూ పార్కు) పరిరక్షణపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రముఖ వైద్యుడు, వాకర్స్ క్లబ్ సభ్యుడు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు కోరారు. కార్తీకమాసం సమీపిస్తున్న నేపథ్యంలో కోనేరుకు సహజంగా చేరే వర్షపు నీటి ప్రవాహ మార్గాలపై సమగ్ర పరిశీలన జరిపి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "ముత్యాలమ్మ కోనేరు పలాస ప్రజలకు ఎంతో ముఖ్యమైన జలవనరు. ప్రతిరోజూ వందలాది మంది నెహ్రూ పార్కుకు వచ్చి సేదతీరుతున్నారు. కార్తీకమాసంలో భక్తులు దీపారాధనలు, తెప్పోత్సవాలు, పుణ్యస్నానాలు నిర్వహిస్తారు. అలాంటి ప్రాంతం పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరం" అని డాక్టర్ జీవితేశ్వరరావు అన్నారు. "కోనేరుకు ఎగువ ప్రాంతాల నుంచి వర్షపు నీరు చేరే పాత కాలువలు కొన్ని ప్రాంతాల్లో నిర్మాణాలతో కప్పివేయబడినట్లు, మరికొన్ని చోట్ల నీటి ప్రవాహానికి ఆటంకాలు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని గతంలో పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఇటీవల కమిషనర్ దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్లగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు" అని తెలిపారు. "కోనేరుకు నీరు చేరే పాత కాలువలు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ప్రస్తుతం వాటి పరిస్థితి ఏమిటి? ఎక్కడెక్కడ కాలువలు మూసుకుపోయాయి? నీటి ప్రవాహానికి ఎక్కడ అడ్డంకులు ఏర్పడ్డాయి? అనే అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి. అవసరమైన చోట కాలువలను శుభ్రం చేసి మరమ్మతులు చేపట్టి సహజ నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించాలి" అని డాక్టర్ జీవితేశ్వరరావు సూచించారు. "కాలువలపై ఏర్పడిన నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో కోనేరుకు వర్షపు నీరు చేరే మార్గాలకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలి" అని ఆయన కోరారు. "కార్తీకమాసంలో భక్తులు కోనేరు వద్దకు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. అందువల్ల ముందుగానే నీటి నాణ్యతను అధికారులు పరీక్షించాలి. పుణ్యస్నానాలకు నీరు అనుకూలంగా ఉందా లేదా అనే విషయాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి. నీరు స్నానాలకు అనుకూలంగా లేకుంటే ముందుగానే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి" అని ఆయన అన్నారు. "మురుగు నీరు కోనేరులోకి చేరకుండా ప్రత్యేక పర్యవేక్షణ అవసరం. కోనేరు పరిశుభ్రతను కాపాడటం అందరి బాధ్యత. తాత్కాలికంగా శుభ్రం చేయడం కంటే నీటి ప్రవాహ వ్యవస్థను పూర్తిగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలి" అని డాక్టర్ జీవితేశ్వరరావు తెలిపారు. కార్తీకమాసం ప్రారంభానికి ముందే మున్సిపల్ యంత్రాంగం స్పందించి కాలువలు, కోనేరు నీటి నాణ్యత, మురుగు ప్రవాహాలపై సమగ్ర పరిశీలన చేపట్టాలని ఆయన కోరారు. ముత్యాలమ్మ కోనేరు భవిష్యత్ తరాలకు కూడా అందుబాటులో ఉండేలా శాశ్వత పరిరక్షణ చర్యలు చేపట్టాలని డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# జగన్నాథం కుటుంబానికి ఎమ్మెల్యే శిరీష పరామర్శ





**పలాస, సెప్టెంబరు 27 వార్త):** పలాసకు చెందిన ప్రముఖ వైద్యుడు, సీనియర్ వైద్యసేవకుడు డాక్టర్ కొండల జగన్నాథం ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదివారం పరామర్శించారు. పలాసలోని జగన్నాథం నివాసానికి వెళ్లిన ఆమె, ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ జగన్నాథం సతీమణి ప్రభావతి, కుమారులు మధుర చరిత్ర, పలాస ప్రభుత్వ జూనియర్ కాలేజ్ అధ్యాపకుడు కొండల మధుబాబు, రవిబాబు, కుమార్తె శ్రీలతతో మాట్లాడి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు. జగన్నాథం మృతి కుటుంబానికే కాకుండా పలాస ప్రాంతానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రస్తుత విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఈ వేదన నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. లచ్చన్నతో ప్రత్యేక అనుబంధంఈ సందర్భంగా జగన్నాథం కుటుంబానికి పలాస రాజకీయ, సామాజిక రంగాలతో ఉన్న అనుబంధాన్ని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేతో పంచుకున్నారు. సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న, మాజీ మంత్రి గౌతు శివాజీతో డాక్టర్ కొండల జగన్నాథానికి ఉన్న సన్నిహిత సంబంధాలను ప్రభావతి గుర్తుచేశారు. పలాస ప్రాంత సామాజిక, ప్రజా జీవనంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖులతో జగన్నాథానికి ఉన్న అనుబంధం, ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనంగా నిలిచిందని తెలిపారు. వైద్య వృత్తిని కేవలం జీవనోపాధిగా కాకుండా ప్రజాసేవకు ఒక మార్గంగా భావించి, పలాస పరిసర ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అందించిన జగన్నాథం సేవలను పలువురు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన మృతి వైద్యరంగానికే కాకుండా సామాజికంగా కూడా ఒక లోటుగా భావిస్తున్నారు. ఎమ్మెల్యే వెంట ఏపీటీపీసీ ఛైర్మన్ వజ్జ బాబూరావు, పీరికట్ల విఠల్, లోడగల కామేశ్వరరావు, దువ్వాడ శ్రీకాంత్, గాలి కృష్ణారావు, మజ్జి పున్నయ్య, మజ్జి ధర్మారావు తదితరులు ఉన్నారు. వారు కూడా డాక్టర్ జగన్నాథం చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

### మృతుల కుటుంబాలకు..

పలాస నియోజకవర్గ పరిధిలో ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబాలను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదివారం పరామర్శించారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీతో పాటు పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లోని ఆయా కుటుంబాలను ఆమె స్వయంగా కలుసుకుని, మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆప్తులను కోల్పోయిన కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే కొద్దిసేపు మాట్లాడి, వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జరిగిన విషాద ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కుటుంబంలో ఒకరిని కోల్పోవడం తీరని లోటని, ఆ బాధను మాటల్లో వ్యక్తం చేయలేమని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని గౌతు శిరీష సూచించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధిగా బాధిత కుటుంబాలను పరామర్శించడం ద్వారా వారికి అండగా నిలిచారు. నియోజకవర్గంలో ప్రజలకు కష్టకాలంలో తోడుగా నిలవడం, బాధిత కుటుంబాలను పరామర్శించడం ద్వారా వారి సమస్యలను తెలుసుకోవడం ప్రజాప్రతినిధుల బాధ్యతలో భాగమని ఈ సందర్భంగా స్థానికులు తెలిపారు. ఎమ్మెల్యే ఆయా కుటుంబాల వద్దకు స్వయంగా వెళ్లి పరామర్శించడంతో కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కూటమి నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు తమ హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

* ర్యాగింగ్, అసాంఘిక కార్యకలాపాలపై శక్తి యాప్ ద్వారా సమాచారం ఇవ్వొచ్చు
* సమాచారం అందిన వెంటనే రక్షణ చర్యలు చేపడతాం
* పోక్సో చట్టంపై బాలికలకు అవగాహన కల్పించిన శక్తి టీం

**నరసన్నపేట, సెప్టెంబరు 27 (వార్త):** బాలికలు పోక్సో చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని శక్తి టీం సభ్యులు ప్రభావతి, ధనలక్ష్మి సూచించారు. నరసన్నపేట ఎస్సీ బాలికల వసతి గృహంలో వార్డెన్ పి. సరిత ఆధ్వర్యంలో ఆదివారం బాలికలకు పోక్సో చట్టం, మహిళా భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి టీం సభ్యులు మాట్లాడుతూ 18 సంవత్సరాల్లోపు బాలికల రక్షణకు సంబంధించిన చట్టపరమైన అంశాలను వివరించారు. బాలికలు ఎటువంటి వేధింపులు, ర్యాగింగ్ లేదా అసాంఘిక కార్యకలాపాలను ఎదుర్కొన్నా భయపడకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా పోలీసులకు సమాచారం అందించవచ్చని తెలిపారు. ఫిర్యాదు లేదా సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి ఘటన స్థలానికి చేరుకుని అవసరమైన రక్షణ కల్పిస్తారని పేర్కొన్నారు. బాలికలు తమకు ఎదురయ్యే సమస్యలను తల్లిదండ్రులు, వార్డెన్, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాలికలకు చట్టపరమైన రక్షణ, భద్రతా చర్యలపై అవగాహన కల్పించడం ద్వారా వారు సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని శక్తి టీం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

## తుఫాను ఉధ్ధృతికి పరిశోధనా పరికరాలు గల్లంతు

* భావనపాడు సముద్ర ప్రాంతంలో ఏర్పాటు
* సముద్రంలోకి కొట్టుకుపోయిన వైనం

**పలాస, సెప్టెంబరు 27 (వార్త):** ఆర్నబ్ తుఫాను ప్రభావంతో సముద్రం ఉధృతంగా మారడంతో భావనపాడు సముద్ర ప్రాంతంలో పరిశోధన కోసం ఏర్పాటు చేసిన పలు పరికరాలు సముద్రంలోకి కొట్టుకుపోయాయి. మాకన్నపల్లికి చెందిన తెప్పల అజయ్‌కుమార్ కుమారుడు తెప్పల విక్రాంత్ ఖరగ్‌పూర్ భారతీయ సాంకేతిక విద్యాసంస్థలో పరిశోధన చేస్తున్నారు. తన పరిశోధనలో భాగంగా భావనపాడు సముద్ర ప్రాంతంలో ఏర్పాటు చేసిన తేలియాడే పరిశోధనా పరికరాలు, ఇతర సామగ్రి తుఫాను తీవ్రతకు కొట్టుకుపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ పరికరాల ద్వారా పరిశోధనకు అవసరమైన సముద్ర సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తున్నారు. ఇప్పటివరకు సేకరించిన సమాచారంతో పాటు పరికరాలు దెబ్బతినడం, గల్లంతు కావడం వల్ల ఆర్థిక నష్టం కూడా వాటిల్లిందని తెలిపారు. పరికరాలు అందుబాటులో లేకపోవడంతో పరిశోధన కొనసాగింపుపై ప్రభావం పడటంతో పాటు, ఇప్పటికే సేకరించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని పరిశోధనా ఫలితాలను రూపొందించడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని విక్రాంత్ తెలిపారు. సముద్ర ప్రవాహాలు, అలల ఉధృతి ఆధారంగా గల్లంతైన పరికరాలు నువ్వలరేవు, అక్కుపల్లి లేదా బారువా తీర ప్రాంతాల వైపు కొట్టుకువచ్చి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా తీర గ్రామాల ప్రజలు, మత్స్యకారులు సముద్ర తీరంలో అనుమానాస్పదంగా కనిపించే పరిశోధనా పరికరాలు లేదా సామగ్రిని గుర్తిస్తే వాటిని తరలించకుండా



సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. పరిశోధనకు సంబంధించిన పరికరాలు కావడంతో వాటిని యథాతథంగా భద్రపరిచి సమాచారం అందిస్తే పరిశోధకుడికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఒకవైపు విలువైన పరికరాలు గల్లంతు కావడం, మరోవైపు పరిశోధనకు కీలకమైన సమాచారాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడటంతో వాటి ఆచూకీ కోసం తీర ప్రాంతాల్లో సహకారం కోరుతున్నారు. పరికరాలు లేదా సంబంధిత సామగ్రి ఎవరికైనా కనిపిస్తే 8977203072 నంబరుకు సమాచారం అందించాలని తెప్పల అజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లే సమయంలోనూ, తీర ప్రాంత ప్రజలు తమ పరిసరాల్లోనూ ఇలాంటి పరికరాలు కనిపిస్తే వెంటనే సమాచారం అందించి పరిశోధనకు సహకరించాలని కోరారు.

## చెకుముకి సైన్స్ సంబరాల్లో
## పాతపట్నం విద్యార్థుల ప్రతిభ

**పాతపట్నం, సెప్టెంబర్ 27 (వార్త):** స్థానిక పీఎంశ్రీ ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి కన్సొలేషన్ బహుమతిని సొంతం చేసుకున్నారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైన బి లక్ష్మి సహస్ర (10వ తరగతి), బి ఉదయ్ (9వ తరగతి), జి కీర్తిక (8వ తరగతి) ఈ పోటీల్లో పాల్గొన్నారు. తమ శాస్త్రీయ ఆలోచనా విధానం, ప్రశ్నల విశ్లేషణ సామర్థ్యంతో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి రవికుమార్, ఉప విద్యాశాఖ అధికారి విలియమ్స్, మాజీ డీఈఓ బి మల్లేశ్వరరావు, జె.వి.వి రాష్ట్ర కన్వీనర్ గొంటి గిరిధర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కె.వి రత్నకుమారి, వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ రావు విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, విద్యార్థులు నిరంతరం శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.



# విద్యార్థుల కలలకు చిత్రరూపం

* సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు
* ప్రతిభను వెలికితీసేందుకు బహుమతుల ప్రదానం

**పలాస, సెప్టెంబరు 27 (వార్త):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా 'దేశంలోని 25 కోట్ల మంది చిన్నారుల కలలు' అనే అంశంపై విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పలాస రామకృష్ణాపురంలోని శ్రీ సత్యసాయి విద్యా విహార్ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి, సేవా సంకల్ప అభియాన్ జిల్లా కన్వీనర్ చింతా పాపారావు, జిల్లా ఉపాధ్యక్షుడు, సేవా సంకల్ప అభియాన్ సహ కన్వీనర్ పాలవలస వైకుంఠరావు, జిల్లా సేవా సంకల్ప అభియాన్ సహ కన్వీనర్, మాజీ పలాస నియోజకవర్గ కన్వీనర్ రామానంద స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. దేశాభివృద్ధిలో నరేంద్ర మోదీ నాయకత్వంలో చేపట్టిన కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు. ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి హోదాల్లో సుదీర్ఘకాలం ప్రజాసేవ చేసిన ఆయన దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. దేశ భవిష్యత్తుకు విద్యార్థులే ఆధారమని, వారి ప్రతిభను చిన్ననాటి నుంచే గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వివరించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, భావవ్యక్తీకరణ సామర్థ్యాన్ని వెలికితీసే ఉద్దేశంతో చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు దేశాభివృద్ధి, భవిష్యత్ భారతదేశం, సేవాభావం వంటి అంశాలను తమ చిత్రాలు, ప్రసంగాల ద్వారా వ్యక్తం చేశారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన పది మంది విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు మిగిలిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, దేశభక్తి, సామాజిక బాధ్యత, సేవాభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని వారుతెలిపారు. పోటీల నిర్వహణ బాధ్యతలను కంచరాన భుజంగరావు (బుజ్జి) పర్యవేక్షించారు. పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం సందడిగా సాగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గుంటు అప్పారావు, పట్టణ ప్రధాన కార్యదర్శులు బొండా శ్రీనివాసరావు, హనుమంతు రామారావు, భారతీయ జనతా యువమోర్చా పట్టణ అధ్యక్షుడు పొందర ఈశ్వరరావు, పట్టణ కార్యదర్శి బుదరెడ్డి శ్రీనివాసరావు, సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ప్రయోజన ప్రముఖ్ పెరుమాల రాంబాబు, బి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## ఆదిత్యుని సన్నిధిలో శ్రీరామానందభారతి

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 27(వార్త):** ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత సూర్య నారాయణ స్వామిని ఆదివారం ఉదయం శ్రీసౌభాగ్య భువనేశ్వరి పీఠం మౌనానంద తపోవనం ఆశ్రమం శ్రీరామానందభారతి దర్శించుకుని పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు ఇప్పిలి సందీప్ శర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారికి ప్రసాద్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్ సాయి స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించి, స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అలాగే సూర్యనారాయణస్వామిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. టికెట్లు రూపేనా రూ.83,000, పూజలు, విరాళాల రూపంలో రూ.40,633, ప్రసాదాల రూపంలో రూ.81,720, దర్శనం, సూర్యనమస్కారములు, వివిధ సేవలు, ప్రసాదాల బుకింగ్‌ను మరింత సులభతరం చేస్తూ ఆన్‌లైన్ రిజర్వేషన్ ద్వారా రూ.81943, ఆదాయం వచ్చిందని ఈవో తెలిపారు.

## కౌశలం ద్వారా ఉద్యోగావకాశాలు

**పాతపట్నం, సెప్టెంబర్ 27 (వార్త):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'కౌశలం' కార్యక్రమంలో భాగంగా ఐటీఐ పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ, యువకులకు సోమవారం శ్రీకాకుళంలో జిల్లాస్థాయి ఉద్యోగ మేళా నిర్వహించ నున్నట్లు పాతపట్నం మండల స్వర్ణ గ్రామం అధికారి బి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీఐ కోర్సు ఉత్తీర్ణులై అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఆసక్తి గల యువతీ యువకులు సోమవారం ఉదయం 9 గంటలకు శ్రీకాకుళంలోని 80 ఫిట్ రోడ్ వద్ద ఉన్న 'గీతం డిగ్రీ కళాశాల' ప్రాంగణంలో జరిగే ఇంటర్వ్యూలకు తమ విద్యార్హత ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు. ఈ అవకాశాన్ని పాతపట్నం మండల పరిధిలోని ఐటీఐ అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వంశధార కాలువను
## ఇచ్ఛాపురం వరకు పొడిగించాలి

* పలాస, ఇచ్ఛాపురంలను సస్యశ్యామలం చేయాలి
* ఇచ్ఛాపురం ఎంఎల్ఏ అశోక్ బాబుకు వంశధార సాగు జల సాధన కమిటీ వినతి

**మందస, సెప్టెంబరు 27(వార్త):** వంశధార కాలువను ఇచ్ఛాపురం వరకు పొడిగించాలని ఇచ్ఛాపురం ఎంఎల్ఏ బెందాళం అశోక్ బాబును వంశధార సాగు జల సాధన కమిటీ నాయకులు కోరారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం అందజేశారు. శ్రీకాకుళం జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలైన ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల రైతులు పంటలు పండించుటకు నీరు లేక భూములు వదులుకోలేక నానా అవస్థలు పడి వ్యవసాయం చేస్తూ అప్పుల పాలవుతున్నారన్నారు. క్రమేణ భూములు వదిలి వలస కూలీలుగా జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా ప్రాంతంలో అనేక జలవనరులు ఉన్నప్పటికీ రైతులకు నీరు అందించటంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. ప్రస్తుతం మా ప్రాంతంలో ఉన్న జల వనరులన్నీ వర్షాధారపు వనరులేనని, పట్టుదల అవగాహనలతో ఆలోచిస్తే పెద్దలకు సాధ్యం కానిది ఏదీ లేదన్నారు. రైతుల దురదృష్టమో, దౌర్భాగ్యమో ప్రభుత్వాలు దృష్టి సారించడం లేదన్నారు. 1962 సంవత్సరంలో శ్రీకాకుళం జిల్లా సస్యశ్యామలం చేయటానికి వంశధార ప్రాజెక్టు శంకుస్థాపన చేయడమైదని, ఆనాడు ఇచ్ఛాపురం నియోజకవర్గం వరకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో ప్రతిపాదించడం అయిందని, కానీ నేటి పాలకులు సమస్యను పెడచెవిని పెట్టడంతో రైతులు ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు. ఎంఎల్ఏగా మీ వత్తిడితో నేరేడు బ్యారేజ్ సమస్యకు పరిష్కార మార్గం కనుగొన్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, అదే స్ఫూర్తితో పనులు ప్రారంభం చేసి నేరేడు ప్రాజెక్టు ఒరిస్సా సరిహద్దు సమస్యపై మన రాష్ట్ర ప్రభుత్వము త్వరగా స్పందించి, ఇచ్ఛాపురం వరకు కాలువను పొడిగించి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గం సస్యశ్యామలం చేయాలని కోరారు. కేంద్ర బృందం మహానది నుండి విశాఖపట్నం గూగుల్ సెంటర్ కు నీరు అందించే ప్రతిపాదనలో భాగంగా డబారుసింగి రిజర్వాయర్ కు అనుసంధానం గూర్చి ప్రస్తావన వచ్చిందని, ఈ విషయం కూడా దృష్టి సారించగలరని ఆశిస్తూమన్నారు. నిరుపయోగంగా పడి ఉన్న తురకశాసనం ఉద్దానం మంచి నీటి స్కీంను వ్యవసాయానికి మళ్లించి, రైతులను ఆదుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో బొడ్డుపాడు వేపాడు చెరువు, జంతిబంధ, దామోదరసాగరం, సునాముదిలను అనుసంధానం చేయగలిగితే పలాసలో 6, మందసలో 20, సోంపేటలో 5 మండలాలలోని సుమారు 21పంచాయతీలకు చెందిన రైతులకు సాగునీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో వంశధార సాగునీరు సాధన కమిటీ ఉపాధ్యక్షుడు ధర్మార్పు వెంకటరావు, హేమారావుచౌదరి, నల్ల హడ్డి, మజ్జి బాబురావు, వాయిలపల్లి మాధవరావు, బమ్మిడి భూపతి, కొవ్వూరు దశరధి, దేవాడ నారాయణరావు, పెద్దింటి శశిధరవర్మ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు
## నీటమునిగిన పంట పొలాలు

* ఐదు రోజులుగా నీటిలోనే వందలాది ఎకరాలు
* పంటల పరిస్థితిపై రైతుల్లో ఆందోళన
* నీరు ఎప్పుడు తొలగుతుందో తెలియక అన్నదాతల ఆవేదన



**నరసన్నపేట, సెప్టెంబరు 27 (వార్త):** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నరసన్నపేట మండలంలోని పలు ప్రాంతాల్లో పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. వర్షాలు తగ్గి ఐదు రోజులు గడుస్తున్నా సుందరాపురం సమీపంలోని వ్యవసాయ భూముల్లో నీరు ఇంకా నిలిచే ఉంది. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మండలంలోని సుందరాపురం సమీపంలో కంబకాయ, మామిడివలస, సుందరాపురం గ్రామాలకు చెందిన వందలాది ఎకరాల పంట పొలాలు ముంపులోనే కొనసాగుతున్నాయి. పొలాల్లో నీరు నిలిచిపోవడంతో పంటలకు గాలి, ఎండ తగలక దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీరు ఎప్పుడు పూర్తిగా తొలగిపోతుందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పంటల సాగు కోసం పెట్టిన పెట్టుబడులు, కష్టార్జితం వృథా అవుతుందేమోనని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరు ఎక్కువకాలం పొలాల్లో నిలిచిపోతే పంట నష్టపోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు. ముంపు ప్రాంతాల్లో నీటిని త్వరగా తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. పంట పొలాలను పరిశీలించి నష్టం అంచనా వేయడంతో పాటు, ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# పలాసపురం కాలనీలో సమస్యల తిష్ట!

సోంపేట, సెప్టెంబర్ 27 (వార్త): పలాసపురం గ్రామ సమీపంలో సుమారు మూడు ఏళ్ల క్రితం ఏర్పాటైన ఇందిరమ్మ కాలనీలో అనేక సమస్యలు తిష్ట వేశాయి. కాలనీవాసులకు ఎటువంటి సౌకర్యాలు లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. తాజాగా ఇటీవల వర్షాలకు కాలనీ మధ్యలో విపరీతంగా నీరు నిల్వ ఉంటూ చెరువును తలపిస్తోంది. దీనివల్ల దుర్వాసన, దోమలతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. మురికి నీరు బయటకు వెళ్ళటానికి అవకాశం లేదంటూ వాపోతున్నారు. కాలనీలో డ్రైన్ నిర్మాణానికి తవ్వకాలు జరిపి రెండు నెలలుగా అలాగే విడిచిపెట్టారని, ఇప్పటివరకు నిర్మాణం





జరగలేదని వాపోతున్నారు. ఇందుకోసం తమ ఇండ్ల ఎదురుగా ఉన్న మెట్లు కూడా తొలగించడంతో ఇంటి నుంచి బయటకు రాకపోకలకు తీవ్ర



ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. చిన్నపిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలనీకి కనీసం మంచినీటి సౌకర్యం కల్పించలేదని పేర్కొంటున్నారు. అప్పులు చేసి సొంతంగా బోర్లు వేసుకుంటూ గడుపుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ పథకాల ద్వారా ఏ ఒక్కరికి ఒక్క రూపాయి కూడా రాలేదని వాపోయారు. పేరుకే ఇందిరమ్మ కాలనీ తప్ప ఇండ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయకపోవడం దురదృష్టమని పేర్కొన్నారు. వీధిలో వీధిలైట్లు కూడా సక్రమంగా వెలిగే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంటు స్తంభం విరిగిపోయి ఏళ్లు గడుస్తున్న ఎవరూ పట్టించుకోవడంలేదని పేర్కొంటున్నారు. ఏ క్షణం విరిగి పడుతుందో చెప్పలేని పరిస్థితి ఉందని ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు విరిగినా పెద్ద ప్రమాదమే తప్పదని భయపడుతున్నారు. పంచాయతీ నిండా నాయకులకు కొదవలేదని ఎల్లవేళలా మేమున్నామంటూ అటు తెలుగుదేశం ఇటు వైసిపి నాయకులు మాటలతో మభ్య పెట్టడమే తప్ప తమ సంక్షేమానికి కృషి చేసింది ఏమీ లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు ఈ కాలనీ పై దృష్టి సారించి ఇక్కడ సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారంతా కోరుతున్నారు.



## రూ.22వేల ఆర్థిక సాయం

మందస, సెప్టెంబరు 27(వార్త): మందస మండలంలోని లొహరిబంద గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నర్తు వెంకటరమణ రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషయం తెలుసుకుని, కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సోంపేటలోని మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ(10వ తరగతి బ్యాచ్, 1987–88)సభ్యులు బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి, పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నర్తు వెంకటరమణ భార్య రోజాకు 22,000 వేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు ఒక బియ్యం బస్తా అందించారు. దురదృష్టకరమైన ఆ ప్రమాదంలో ఇంటి కుటుంబ యజమాని కోల్పోవడం చాల బాధాకరమని, భవిష్యత్తులో కూడ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మేమున్నాం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు తడక మాధవరావు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మద్దు తిరుపతిరావు, పాపారావు పాల్గొన్నారు. అనంతరం వెంకటరమణ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా పరిస్థితిని తెలుసుకుని సోంపేట నుంచి వచ్చి మాకు ఆర్థిక సహాయం అందించిన మీ మేమున్నాం స్వచ్ఛంద సంస్థ సభ్యులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## నేడు మందసలో ఎంఎల్ఏ గౌతు శిరీషా పర్యటన

మందస, సెప్టెంబరు 27(వార్త):పలాస నియోజకవర్గం శాసనసభ్యురాలు గౌతు శిరీష మందస మండలంలో ఈ నెల 28న సోమవారం పర్యటించనున్నారని తెలుగుదేశం పార్టీ మందస మండల అధ్యక్షుడు బావన దుర్యోధన చెప్పారు. ఉదయం 11గంటలకు గెడ్డవూరులో ఇటీవల మరణించిన వంక యాదవరావు కుటుంబాన్ని పరామర్శిస్తారని, ఉదయం 11.30 గంటలకు భేతాళపురం పంచాయతీలోని రట్టి గ్రామంలో ఇటీవల మరణించిన పులారి దుర్యోధన కుటుంబాన్ని, మధ్యాహ్నం 12.00గంటలకు సువర్ణపురం పంచాయతీలోని నాతుపురం గ్రామంలో ఇటీవల మరణించిన పుచ్చ మీనాక్షి కుటుంబాన్ని పరామర్శిస్తారన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం 12.30గంటలకు సువర్ణపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సాలీన భీమారావు పరామర్శిస్తారని, సాయంత్రం 4.00 గంటలకు పలాస పార్టీ కార్యాలయంలో ఇటీవల తుఫాన్ కు జరిగిన నష్టంపై అధికారులతో జరిగే సమీక్ష సమావేశంలో పాల్గొంటారన్నారు. ఎంఎల్ఏ శిరీషా పర్యటనను విజయవంతం చేయాలని దుర్యోధన కోరారు.

## కార్యకర్తలే పార్టీకి బలం




పాతపట్నం, సెప్టెంబర్ 27 (వార్త) : పాతపట్నం నియోజకవర్గ తెదెపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ క్యాడర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలైన బలం అని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేయడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజలకు చేర్చాలని సూచించారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల కృషి వలనే భవిష్యత్తులో పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. అలాగే నాయకత్వంపై విశ్వాసం ఉంచుకుని సమష్టిగా ముందుకు సాగితే పార్టీకి విజయాలు ఖాయం అని పేర్కొన్నారు. "ప్రజల మద్దతే పార్టీకి ప్రాణం– కార్యకర్తలే ఆ బలానికి ఆధారం" అని ఎమ్మెల్యే గోవిందరావు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తెదెపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపిలో చేరిన జనసేన నాయకులు



ఇచ్ఛాపురం, సెప్టెంబరు 27 (వార్త): మున్సిపాలిటీ పరిధి 14 వ వార్డ్ కు చెందిన సమీనా సిద్దు జనసేన పార్టీ నుండి వైస్సార్సీపీ లో చేరారు. శ్రీకాకుళం జిల్లా ఐ టి విభాగం అధ్యక్షులు ఉప్పాడ విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోచేరారు. వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పైల దేవదాస్ రెడ్డి, మద్దు వెంకట రావు, లద్దు పాత్రో, ధర్మారావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అన్నసంతర్పణకు శ్రీరామ్ రమణారావు విరాళం



పాతపట్నం, సెప్టెంబర్ 27 (వార్త): వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు పాతపట్నం మండలంలోని లాభర, లోగిడి, సింగపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించిన శ్రీరామ్ రమణారావు నిర్వాహకులను కలిసి ఉత్సవాల ఏర్పాట్లను సందర్శించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వహిస్తున్న అన్నసంతర్పణ కార్యక్రమాలకు తన వంతు సహాయంగా రూ.75 వేలు విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ రమణారావు మాట్లాడుతూ వినాయక చవితి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు తనవంతు సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. అన్నసంతర్పణ కార్యక్రమాలకు విరాళం అందించిన శ్రీరామ్ రమణారావుకి ఆయా గ్రామాల వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అభినందనలు తెలిపారు.

# ఆపదలో ఉన్న మిత్రునికి అండగా..

*** కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కృష్ణవేణి * 44 వేలు రూపాయల నగదు సహాయం * దాతృత్వం చాటుకున్న మిత్రులు**



కవిటి, సెప్టెంబర్ 27 (వార్త): కవిటి మండలం కమలాయి పుట్టుగ గ్రామానికి చెందిన ఇసురు కృష్ణవేణి అనే మహిళ అనారోగ్య సమస్యతో చాలా ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతోంది. కొన్నేళ్లుగా కిడ్నీ వ్యాధితో సతమతమవుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ కుటుంబాన్ని నడపడం క్లిష్టంగా మారిన పరిస్థితి. ఈ నేపథ్యంలో రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996–97 లో కలసి పదో తరగతి చదువుకున్న విద్యార్థులు తోటి విద్యార్థికి అండగా నిలిచి ఆదుకున్నారు. ఒక్కొక్కరూ తమకు తోచిన రీతిలో ఇచ్చిన ఆర్థిక సహాయాలు ఒక చోటికి చేర్చి మొత్తం 44 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం కమలాయి పుట్టుగలో ఉంటున్న కృష్ణవేణికి అందజేశారు. ఈ విద్యార్థుల బృందం ఎంతోకాలంగా ఇటువంటి సేవా కార్యక్రమాలతో తమ దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. మానవసేవయే మాధవ సేవగా భావిస్తూ కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న వారికి అండగా నిలుస్తున్నారు. కృష్ణవేణి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకున్నారు. ఈ సహాయం అందించిన విద్యార్థి బృందానికి కమలాయి పుట్టుగ గ్రామస్తులు, బాధిత కుటుంబీకులు అభినందించారు.

## 1.30 కోట్లతో మధుపురం రోడ్డు నిర్మాణం

కంచిలి, సెప్టెంబర్ 27 (వార్త): కంచిలి మండలం మధుపురం గ్రామానికి ఎన్నో ఏళ్లుగా తీవ్ర సమస్యగా ఉన్న రహదారికి కష్టాలు తీరనున్నాయి. కొత్తగా కోటి 30 లక్షల రూపాయల నిధులతో తారు రోడ్డు నిర్మాణానికి కూటమి నాయకులు ఆదివారం శంకుస్థాపన చేశారు. మండల టిడిపి అధ్యక్షుడు మాదిన రామారావు, జనసేన పార్టీ ఇచ్ఛాపురం ఇన్చార్జ్ దాసరి రాజు, మండల బిజెపి అధ్యక్షుడు బూరాడ రామకృష్ణ తదితరులు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే అశోక్ బాబు కృషితో అన్నిచోట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మధుపురం గ్రామ ప్రజలకు తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీలోకి భారీగా చేరికలు

టెక్కలి/సంతబొమ్మాళి, సెప్టెంబరు 27 (వార్త):టెక్కలి మండలంలోని సీతాపురం, తిర్లంగి పంచాయతీల పరిధిలో తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 500 మంది కార్యకర్తలు, వారి కుటుంబాలు నిమ్మాడలోని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు క్యాంపు కార్యాలయంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీతాపురం పంచాయతీ పరిధిలోని వీర రామకృష్ణాపురం, తిర్లంగి పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు చేరడంతో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారిలో బెండి శ్రీనివాసరావు, బెండి అప్పలసూర్యనారాయణ, టి. జగ్గారావు, బెండి కామరాజు, సోమేశ్వరరావు తదితరులు ఉన్నారు. వారి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు టీడీపీ కండువాలు ధరించారు.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన తహశీల్దార్

ఎల్ఎన్‌పేట, సెప్టెంబర్ 27 (వార్త): మండలంలోని ఇటీవల తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలు వలన పంట పొలాలు, రోడ్లు నీట మునిగాయి ఆదివారం దబ్బ పాడు, తురక పేట, ధనుకువాడ, మిరియాపల్లి గ్రామాల్లో తహసిల్దార్ జె.ఈశ్వరమ్మ తో పాటు మండల సిబ్బంది నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఎల్ ఎన్ పేట జంక్షన్, కోవిలాం గ్రామ సమీపంలో ఉన్న జాతీయ రహదారిని పరిశీలించి వరద కారణంగా జరిగిన రోడ్డు గుంతలను పరిశీలించి, తాత్కాలికంగా, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా గుంతల్ని పూడ్చాలని, ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించారు. జరిగిన నష్టాన్ని ఉన్నతాధికారులకు నివేదికలు పంపించామని తెలిపారు. తహసిల్దార్ తో పాటు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్తపురంలో లక్ష రూపాయలకు లడ్డూ వేలం

పలాస, సెప్టెంబరు 27 (వార్త):పలాస–కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిలోని పురుషోత్తపురంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. వినాయక చవితిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం రాత్రి నిర్వహించిన లడ్డూ వేలం భక్తుల సందడితో ఉత్సాహభరితంగా సాగింది. వినాయకుని ప్రసాదంగా భావించే లడ్డూను సొంతం చేసుకునేందుకు భక్తులు ఆసక్తిగా వేలంలో పాల్గొన్నారు. ఒకరిని మించి మరొకరు పోటీగా ధరను పెంచడంతో వేలం కార్యక్రమం ఉత్కంఠగా మారింది. చివరకు పలాస––కాశీబుగ్గ పురపాలక సంఘం మాజీ చైర్మన్ బళ్ల గిరిబాబు సోదరుడు బళ్ల ఆనంద్, ఆయన సతీమణి సుజాత రూ.1,02,000లకు లడ్డూను దక్కించుకున్నారు. లడ్డూను వినాయకుని ఆశీస్సులకు ప్రతీకగా భావిస్తున్నామని బళ్ల ఆనంద్ దంపతులు తెలిపారు. స్వామివారి కృపతో తమ కుటుంబానికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. భక్తుల సమక్షంలో లడ్డూను సొంతం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు బళ్ల ఆనంద్ దంపతులను ఘనంగా సత్కరించి, లడ్డూను అందజేశారు. ఈ సందర్భంగా పురుషోత్తపురం వీధి యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీలాపురం, ఉప్పరపేటలో వెలుగులు

*** 'జాతీయవార్త' కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు**
*** వీధి దీపాల సమస్యకు తక్షణ పరిష్కారం**
*** అధికారుల స్పందనకు మాజీ కౌన్సిలర్ కర్రి మాధవరావు కృతజ్ఞతలు**

పలాస, సెప్టెంబరు 27 (వార్త): నీలాపురం కాలనీ, ఉప్పరపేటలో వీధి దీపాల సమస్యపై 'జాతీయ వార్త'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వీధి దీపాలు పనిచేయక రాత్రివేళల్లో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వెలువడిన కథనానికి స్పందించిన పలాస–కాశీబుగ్గ మున్సిపల్ అధికారులు, విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకుని వెంటనే చర్యలు చేపట్టారు. సంబంధిత ప్రాంతాలను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో వీధి దీపాలు తిరిగి వెలిగాయి. నీలాపురం కాలనీతో పాటు ఉప్పరపేటలోని కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు పనిచేయకపోవడంతో రాత్రివేళల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులతో పాటు ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడేవారు. దీంతో సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. "జాతీయ వార్త"కు స్పందించిన అధికారులు సమస్యపై వెలువడిన జాతీయ వార్తకు స్పందించిన సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. విద్యుత్ సిబ్బంది లోపాలను గుర్తించి మరమ్మతులు పూర్తి చేశారు. దీంతో నీలాపురం, ఉప్పరపేటలో వీధి దీపాలు వెలిగాయి. వీధి దీపాల సమస్యను పరిష్కరించిన మున్సిపల్ కమిషనర్ ఐ శ్రీనివాసులుతో పాటు సంబంధిత విద్యుత్ అధికారులకు, సిబ్బందికి మాజీ కౌన్సిలర్ కర్రి మాధవరావు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యను గుర్తించి 'జాతీయ వార్త' వెలువడిన వెంటనే స్పందించడం అభినందనీయమన్నారు. ప్రజలకు సంబంధించిన మౌలిక వసతుల సమస్యలపై అధికారులు ఇదే తరహాలో స్పందిస్తే ప్రజల్లో ప్రభుత్వ యంత్రాంగంపై మరింత విశ్వాసం పెరుగుతుందని తెలిపారు.

## హరిపురంలో కరపత్రాల ఆవిష్కరణ

మందస, సెప్టెంబరు 27(వార్త): మందస మండలంలోని హరిపురంలో గల మార్పు ట్రస్టు గ్రంథాలయంలో ప్రజా విజ్ఞాన వేదిక, ప్రజా విజ్ఞాన సాహితీ కళావేదిక ప్రతినిధులు సంయుక్తంగా సమావేశమై ఉపన్యాసాల పోటీ కరపత్రం ఆవిష్కరించారు. సమాజంలో మానవతా విలువలు మీ పరిశీలన అనే అంశంపై ఆదిత్య డిగ్రీ కళాశాల హరిపురం, బాలిగాం జంక్షన్ లో అక్టోబరు రెండున ఉపన్యాస పోటీలు జరుగుతాయన్నారు. గాంధీ జయంతి సందర్భంగా అక్టోబరు రెండున శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించబడుతుందన్నారు. ఉత్సాహవంతులైన వజ్రపుకొత్తూరు, పలాస, మందస, సోంపేట మండలాలకు చెందిన ఎవరైనా పాల్గొనవచ్చని తెలిపారు. ఉపన్యాసంలో మంచి ప్రతిభ చూపినవారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వబడుతుందన్నారు. మెమంటోలు ఇచ్చి సత్కరించబడుతుందన్నారు. కార్యక్రమములో నల్ల హడ్డి, దేవాడ నారాయణరావు, మామిడి కోదండరావు, గొలుసు మురళీ కృష్ణ, మార్పు జగన్మోహనరావు, దున్న రామారావు, రాపాక నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని ఆశీస్సులు అందరికీ ఉండాలి

సోంపేట, సెప్టెంబర్27 (వార్త): వినాయకుని ఆశీస్సులు అందరికీ ఉండా లని, అందరి జీవితాలు చల్లగా కొనసాగాలని సోంపేట మాజీ ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు ఆకాంక్షించారు. బెంకిలి గ్రామంలో గొల్ల వీధిలో నిర్వహిస్తున్న వినా యక చవితి ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన ఆదివారం డాక్టర్ దాసు , వినా యకుడిని సందర్శించారు. స్వామికి పూజలు నిర్వహించి గ్రామ ప్రజలంతా ఆయు రారోగ్యాలతో ఉండేలా భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోటరాజు, సాహూకారి జానీ, పోకల బాబురావు, ధర్మారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారికి సన్మానం

పలాస, సెప్టెంబరు 27 (వార్త): వినాయక చవితి వేడుకలు, నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిర్వహించడంలో పోలీసు శాఖ అందించిన సహకారానికి గుర్తింపుగా బంబూఫ్లాట్ పూజా కమిటీ ఆధ్వర్యంలో ప్రాంతీయ పోలీసు అధికారి ఎస్. కన్నన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, భక్తులు పోలీసు అధికారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. వినాయక చవితి సందర్భంగా బంబూఫ్లాట్ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు వేడుకల్లో పాల్గొన్నారు.

## ముంపు నీరు తొలగింపులో అధికారులు

సోంపేట, సెప్టెంబర్ 27 (వార్త): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరి పంట అనేకచోట్ల ముంపుకు గురవడంతో మండల వ్యవసాయ అధికారి బొర్ర నరసింహమూర్తి, నీటిపారుదల శాఖ అధికారి సూర్య ప్రకాష్, తహసిల్దార్ బి. అప్పలస్వామి తదితరులు ఆయా ప్రాంతాల్లో ముంపునీటిని బయటకు తరలించేందుకు ఆదివారం నుంచి సన్నాహాలు ముమ్మరం చేశారు. ముఖ్యంగా పలాసపురం, లక్కవరం, బారువపేట, కుత్తుమ, ఋషికుద్ద, గొల్లగండి, తదితర గ్రామాల్లో ముంపునీటిని బీల బట్టి కాలువ ద్వారా సముద్రానికి తరలించే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ముంపు నీరు ఆదివారం నాటికి 40 శాతం తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. పంట పొలాల్లో నీరు తగ్గిన చోట యూరియా 22 కేజీలు, పొటాస్ 20 కేజీలు కలిపి ఎకరానికి చల్లుకోవాలని ఏవో నరసింహమూర్తి తెలిపారు. పైరు వేగంగా కోల్కునేందుకు హెక్సా కొనాజాల్ రెండు మిల్లీలీటర్లు, లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.

## డాక్టర్ దాసుకు ఘన సన్మానం

సోంపేట, సెప్టెంబర్ 27 (వార్త): మాజీ ఎంపీపీ డాక్టర్ నిమ్మనదాసు కు జింకిభద్ర గ్రామపంచాయతీ ప్రజలు, నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఇదే గ్రామం నుంచి ఎంపీటీసీగా ఎన్నికై ఎంపీపీ పదవిలో ఐదేళ్లపాటు విజయవంతంగా పనిచేసి మండలం తో పాటు తమ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సోంపేటలో గల డాక్టర్ దాసు కార్యాలయంలో ఆదివారం దుస్సాలువ కప్పి దాసును ఘనంగా సత్కరించారు. ఎన్నడూ లేని విధంగా గ్రామ అభివృద్ధికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, జానీ, సూరి, శంకర్, పాపారావు, మోహన్ రావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

మందస, సెప్టెంబరు 27(వార్త): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'స్వర్ణ గ్రామం–స్వర్ణ వార్డు'లలో భాగమైన 'కౌశలం' ద్వారా నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాను జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమాచారం అందించారని మందస ఎంపీడీఓ వై.వెంకటరమణ చెప్పారు. శ్రీకాకుళంలోని అరసవల్లి క్రాస్ రోడ్స్ సమీపంలో, 80 అడుగుల రోడ్డులోని గీతం డిగ్రీ కళాశాలలో ఈ నెల 28వ తేదీ(సోమవారం) ఉదయం 8.30గంటల నుంచి ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో చింతాడ రవి పర్యటన

ఆమదాలవలస, సెప్టెంబరు 27 (వార్త): తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ఆమదాలవలస మండలం కోర్లకోట, చీమలవలస, కొత్తవలస, బూర్జ మండలం అల్లెన, కిలంత్ర తదితర గ్రామాల్లో వైసీపీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవి అనుచరులతో కలిసి పర్యటించారు. బాధితులకు వైసీపీ అండగా ఉంటామన్నారు. అలాగే బాధితులకు నగదు సాయం అందజేశారు. ఆయన వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## గేదెను కాపాడిన ఫైర్ సిబ్బంది

సోంపేట, సెప్టెంబర్ 27 (వార్త): పట్టణంలోని టౌన్ హాల్ వీధిలో యూనియన్ బ్యాంకు వెనుక వైపున ఇంటి నిర్మాణానికి తీసిన గోతిలో వర్షానికి నిండిన నీటిలో మునిగిపోయిన గేదెను సోంపేట అగ్నిమాపక శాఖ అధికారి సూర్యారావు ఆధ్వర్యంలో సిబ్బంది ఆదివారం సురక్షితంగా కాపాడారు. రోప్ సహాయంతో గోతిలోకి వెళ్లిన సిబ్బంది గేదెను జాగ్రత్తగా కట్టి ఒడ్డుకులాగారు. కంట్రోల్ రూమ్ నుంచి అందిన సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకున్నారు. గేదెను సంబంధిత రైతుకు అప్పగించారు.

## 31న వనవాసి అక్షర కెరటాలు పుస్తక ఆవిష్కరణ

మందస, సెప్టెంబరు 27(వార్త): ప్రముఖ కవి, రచయిత సవర సోములయ్య రచించిన వనవాసి అక్షర కెరటాలు అనే కవితా సంపుటి, పాటల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్నట్టు సోములయ్య తెలిపారు. అక్షర కెరటాలు కవితా సంపుటి–పాటలు పుస్తకాన్ని కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిస్క కృష్ణయ్య ఆవిష్కరిస్తారని, పుస్తకాన్ని రచయిత మామిడి కోదండరావు సమీక్షిస్తారన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుడు సవర సోములయ్య ఉద్యోగ విరమణ సభ కూడా ఈ నెల 30న నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. మందస మండలంలోని కొంకడాపుట్టి పంచాయతీలో కిల్లోయికాలనీలోని జీటీడబ్ల్యుఏజీహెచ్ స్కూలులోని పే సెంటర్, స్కూల్ కాంప్లెక్స్ 30న బుధవారం ఉదయం 9.30గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఉద్యోగ విరమణ, అభినందన సభ కలిపి జరుగుతాయన్నారు.

## ఆమదాలవలసలో నూరాని మసీదులో జష్నే గౌసుల్ వరా వేడుకలు

ఆమదాలవలస, సెప్టెంబరు 27 (వార్త): ఆమదాలవలస మున్సిపాలిటీ లో గల వరదావరి క్వార్టర్స్ లో ఉన్న నూరాని మసీదులో ఆదివారం జష్నే గౌసుల్ వరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూరాని మసీదు సెక్రటరీ షేక్. అబ్బు రహీం ఆధ్వర్యంలో మసీదు నుంచి ముస్లిం కాలనీ వరకు ఊరేగింపు చేశారు. కూన రవి కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ఒడిశా ధామ్ నగర్ షరీఫ్ ఇస్లామిక్ పండితుడు మౌలానా అస్గర్ అలీ మిస్బాహి ముఖ్య అతిథిగా వెచ్చేసి ప్రసంగించారు. అనంతరం ఫాతియా, సలాం, ఖురాన్ ఖాని, కార్యక్రమాలు నిర్వహించి, లంగర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నూరాని మసీద్ ఇమామ్ అలీ అహ్మద్, షేక్.జిలాని, షేక్ అబ్బురహిం, బొకారి, మక్బుల్, యాషీన్, అల్లభగాష్, ఫక్రూ, మదీనా, మాలిక్, మస్తాన్, జలీల్, జాము, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అర్చక సమావేశం

ఇచ్ఛాపురం సెప్టెంబరు 27 (వార్త): స్వేచ్ఛవతిఅమ్మవారి దేవాలయంలో అర్చక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో అర్చకుల ఐక్యత, ధర్మప్రసారం,భక్తులకి ధర్మమం పట్ల అవగాహనా మరియు దేవాలయాల పరిరక్షనకోసం లోకానదశీ ఆనందరావు (రాష్ట్ర అర్చక పురోహిత అధ్యక్షులు )వివరించారు. ఈ కార్యక్రమం లో వి హెచ్ పి సభ్యులు రావి రాంప్రసాద్ మాస్టర్,అధ్యక్షులు పాక తులసి దాస్, ఆసి జగన్ మోహన్ రెడ్డి,లోపింటి సత్యం రెడ్డి,ఉప్పాడ రాజారెడ్డి,కాతిల దుర్యోధన,రావి జయకృష్ణ,రావి విజయ లక్ష్మి,నందికి వెంకటరెడ్డి, పాతిర్ల గిరిబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోయివీధిలోని మహాఅన్నదానం

మందస, సెప్టెంబరు 27(వార్త):మేజరు పంచాయతీ మందస పట్టణంలోని బోయివీధిలో మహా అన్నదానం కార్యక్రమంలో ఆదివారం రాత్రి జరిగింది. వినాయక నిమజ్జనాన్ని భక్తి, శ్రద్ధలతో శనివారం రాత్రి జరిపారు. అనంతరం ఈ మహా అన్నదానం కార్యక్రమాన్ని వినాయక పూజా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మందస పంచాయతీ మాజీ సర్పంచ్ డుంకురు తిరుపతిరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, క్లస్టర్ ఇన్ చార్జి రాజాన మహేశ్ బోయివీధి అన్నదానానికి ఉదారత చూపారు. కార్యక్రమంలో డుంకురు తిరుపతిరావు, రాజాన మహేశ్ లతో పాటు తలగాన క్రిష్ణ, వాసు, లావేటి రంగ, ధర్మారావు, బోయివీధి పూజా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546